ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది:23.04.2026 సమయం:12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. తమిళనాడు, పశ్చిమ బెంగాల్ శాసన సభలకు ఈరోజు జరుగుతున్న ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది.

2. జాతీయ విద్యా విధానం 2020' ద్వారా దేశ విద్యా వ్యవస్థ కొత్త దిశను సాధిస్తోందని ఇది విద్యార్థులలో జిజ్ఞాస, ప్రతిభ, నైపుణ్యాలను పెంపొందిస్తుందని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా చెప్పారు.

3. గడిచిన 12 ఏళ్లలో భారత సముద్రయాన రంగం - అసమాన వృద్ధికి ఇంజిన్‌లా మారిందని కేంద్ర ఓడరేవుల శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్ అన్నారు.

4. ఐపీఎల్ క్రికెట్ లో భాగంగా ఈరోజు ముంబైలో జరిగే మ్యాచ్ లో ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడుతాయి.

---------------------------------

**REV. TN - VOTER TURNOUT**

తమిళనాడులో ఒకే విడతలో ఈరోజు జరుగుతున్న శాసన సభ ఎన్నికలలో అన్ని జిల్లాల్లో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. కడపటి సమాచారం అందే సమయానికి 37.56 శాతం ఓటింగ్ నమోదైంది. నామక్కల్, ఈరోడ్ జిల్లాల్లో గరిష్టంగా 41 శాతం కంటే ఎక్కువ పోలింగ్ నమోదైంది.

చెన్నై, సేలం, తిరుప్పూర్, తిరువణ్ణామలై, విల్లుపురం, విరుదునగర్ జిల్లాల్లో 35 శాతానికి పైగా ఓటింగ్ నమోదైంది. మొత్తం 4 వేల 31 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా, వీరిలో పలువురు మంత్రులు, అధికారులు, న్యాయవాదులు, నటులు, పారిశ్రామికవేత్తలు, వ్యాపార దిగ్గజాలు ఉన్నారు.

**NSD**

**----------------------------**

**WB - POLLING**

పశ్చిమ బెంగాల్ లో జరుగుతున్న మొదటి దశ ఎన్నికల్లో 16 జిల్లాల్లోని 152 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఈ జిల్లాల్లో డార్జిలింగ్, కాలింపాంగ్, జల్పాయ్ గురి, అలీపూర్‌ద్వార్, కూచ్ బెహార్, ఉత్తర, దక్షిణ దినాజ్‌పూర్, మాల్డా, ముర్షిదాబాద్, బీర్‌భూమ్, పశ్చిమ బర్ధమాన్, పురూలియా, బాంకురా, ఝూర్‌గ్రామ్, పశ్చిమ మేదినిపూర్, తూర్పు మేదినిపూర్ ఉన్నాయి. 1,478 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఈ 152 నియోజకవర్గాల పరిధిలో 44 వేలకు పైగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

**NSD**

**----------------------------**

**PM,HM- ELECTION**

తమిళనాడు శాసనసభ ఎన్నికలతో పాటు, పశ్చిమ బెంగాల్‌లో జరుగుతున్న మొదటి దశ పోలింగ్‌లో ప్రజలందరూ ఉత్సాహంగా పాల్గొనాలని బిజెపి సీనియర్ నేత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా విజ్ఞప్తి చేశారు.

ముఖ్యంగా యువ ఓటర్లు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో అత్యంత పవిత్రమైన ఈ విధిని ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా నిర్వర్తించాలని ఆయన కోరారు.

**NSD**

**----------------------------**

**KHARGE-VOTE APPEAL**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ సందర్భంగా, ఓటర్లందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విజ్ఞప్తి చేశారు.

**NSD**

----------------------------

**BIRLA- DPS**

విద్య అనేది కేవలం జ్ఞానాన్ని సముపార్జించే సాధనం మాత్రమే కాదని, అది సమగ్ర వ్యక్తిత్వ వికాసం, జీవన విలువలను అలవర్చుకునే నిరంతర ప్రక్రియ అని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పేర్కొన్నారు. మారుతున్న నేటి కాలంలో, యువత ఆవిష్కరణలు, వినూత్న ఆలోచనలు, సాంకేతికతతో ముందుకు సాగడం అత్యవసరమని ఆయన అన్నారు. న్యూఢిల్లీలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న సందర్భంగా మాట్లాడుతూ ఆయన జాతీయ విద్యా విధానం 2020' ద్వారా దేశ విద్యా వ్యవస్థ కొత్త దిశను పొందుతోందని, ఇది విద్యార్థులలో జిజ్ఞాస, ప్రతిభ, నైపుణ్యాలను పెంపొందిస్తుందని బిర్లా చెప్పారు. యువతలో ప్రజాస్వామ్య అవగాహనను పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అలాగే, 'వికసిత భారత్ 2047' సంకల్పాన్ని సాకారం చేయడంలో విద్యార్థులు చురుకైన పాత్ర పోషించాలని బిర్లా పిలుపునిచ్చారు.

**S/B – OM BIRLA**

**NSD**

----------------------------

**SONOWAL- MARITIME**

గడిచిన 12 ఏళ్లలో భారత్ సముద్రయాన రంగం అసమాన వృద్ధికి ఇంజిన్‌లా మారిందని కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్ అన్నారు. భారత సముద్రయాన రంగ అభివృద్ధిని ఉటంకిస్తూ, 'సాగరమాల' ప్రాజెక్టు ద్వారా దేశం చారిత్రాత్మక మైలురాళ్లను అధిగమించిందని పేర్కొన్నారు. ఓడరేవుల్లో సరుకు రవాణా ప్రక్రియకు పట్టే సమయం 2014లో ఉన్న 96 గంటల నుండి ఇప్పుడు 49 గంటలకు తగ్గిందని చెప్పారు. అంతర్గత జలమార్గాల ద్వారా జరిగే సరుకు రవాణాలో 7 రెట్ల వృద్ధి నమోదైందని, గత ఆర్థిక

సంవత్సరంలో రికార్డు స్థాయిలో 915 మెట్రిక్ టన్నుల సరుకు రవాణా నిర్వహించామని మంత్రి వెల్లడించారు.

**NSD**

**----------------------------**

**INDIA - AFRICA SUMMIT**

నాల్గవ భారత్-ఆఫ్రికా ఫోరం సదస్సు - 2026 ఈ ఏడాది మే 28 నుండి న్యూఢిల్లీలో జరగనుంది. ఈ సదస్సుకు సంబంధించి ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన ప్రాథమిక కార్యక్రమంలో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ప్రసంగించారు. ప్రపంచం సంక్లిష్టమైన భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో భారత్-ఆఫ్రికా భాగస్వామ్యం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని అన్నారు.

నేడు భారత విదేశాంగ విధానంలో - ఆఫ్రికా కేంద్ర స్థానాన్ని ఆక్రమించిందని, ఆఫ్రికా ఖండంలో భారత్ తన దౌత్యపరమైన ఉనికిని విస్తరించిందని పేర్కొన్నారు. భారత్ నాయకత్వం వహిస్తున్న ప్రపంచ స్థాయి కార్యక్రమాల్లో ఆఫ్రికా దేశాలు కీలక భాగస్వాములుగా ఉన్నాయని మంత్రి తెలిపారు.

ఆఫ్రికాకు అతిపెద్ద వాణిజ్య భాగస్వాములలో, ద్వైపాక్షిక పెట్టుబడిదారులలో ఒకటిగా భారత్ అవతరించిందని డాక్టర్ జైశంకర్ చెప్పారు. ఆఫ్రికాలోని ప్రతి ప్రాంతంతో మమేకమవ్వడానికి భారత్ కట్టుబడి ఉందనడానికి ఇది నిదర్శనమని ఆయన అన్నారు.

**Byte - Dr S Jaishankar**

**NSD**

**----------------------------**

**BJP - CONGRESS**

చెన్నైలో ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన అనుచిత వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని బీజేపీ ప్రతినిధి షానవాజ్ హుస్సేన్ అన్నారు.

ఖర్గే చేసిన వ్యాఖ్యలు కేవలం ప్రధానమంత్రిని మాత్రమే కాకుండా, దేశాన్ని కూడా

అవమానించాయని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో ఎన్నికల సంఘం ఇప్పటికే ఖర్గేకు నోటీసులు జారీ చేసిందని గుర్తు చేసిన హుస్సేన్, ఆయనపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని కమిషన్‌ను కోరారు.

**S/B - Shahnawaz Hussain**

**NSD**

---------------------------

**IPL CRICKET**

ఐపీఎల్ క్రికెట్ లో భాగంగా ఈరోజు ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగే మ్యాచ్ లో ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడుతాయి. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. కాగా నిన్న రాత్రి లక్నోలోని ఏకానా క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు లక్నో సూపర్ జెయింట్స్ జట్టుపై 40 పరుగుల తేడాతో విజయం సాధించింది.

**NSD**

---------------------------

**MIRZAPUR ACCIDENT**

ఉత్తరప్రదేశ్‌లోని మిర్జాపూర్ జిల్లా డ్రమ్మండ్‌గంజ్ ప్రాంతంలో నిన్న రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు చిన్నారులతో సహా 11 మంది మరణించారు. కొండ మార్గంలో ఒక ట్రక్కు, కారు, బొలెరో వాహనాల మధ్య ఈ ప్రమాదం జరిగింది.

ప్రమాదం జరిగిన వెంటనే బొలెరో వాహనంలో మంటలు చెలరేగడంతో అందులో ఉన్న ఏడుగురితో సహా, కారు, ట్రక్కు డ్రైవర్లు మృతి చెందారు. మిగిలిన ఇద్దరి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని మిర్జాపూర్ ఎస్పీ అపర్ణా రజత్ కౌశిక్ తెలిపారు.

కొండ దిగువకు వస్తున్న ఒక ట్రక్కు బ్రేకులు విఫలం కావడంతో నియంత్రణ కోల్పోయి ముందు ఉన్న రెండు కార్లను ఢీకొట్టింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాధితులందరినీ గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.

**NSD**

---------------------------

**PREZ, VP, PM - UP ACCIDENT**

ఈ రోడ్డు ప్రమాదంలో ప్రాణనష్టం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

**NSD**

**---------------------------**

**SHUKLA::DIVYA MP-I 23-04-2026**

**MIRZAPUR ACCIDENT**

In Uttar Pradesh, 11 people, including four children, were killed in a road accident in the Dramandganj area of Mirzapur last night. The accident involved a truck, a trailer, a car, and an SUV on a steep hill road.

Mirzapur Superintendent of Police, Aparna Rajat Kaushik said, seven of the victims were traveling in the SUV, which caught fire after the crash, and they were burned to death. Two other victims were the drivers of the car and one of the trucks. The identities of the remaining two victims are still unknown.

According to the police, the accident happened when a truck coming down the hill lost control due to brake failure. The truck hit two cars and then crashed into a parked trailer. The strong impact badly damaged both cars.

Police have started an investigation and are trying to identify all the victims.

**OM AWASTHI, LUCKNOW, MAIL, 0742**

**NEELAM : PAWAN DP-I 23.04.2026**

**REV. TN - VOTER TURNOUT**

In the single phase elections in Tamilnadu today, voting is going on peacefully in all the districts. According to the approximate voters trend, the voting percentage is at **37. 56 percent.** Namakkal, Erode has recorded a maximum of over 41 percent.

Chennai, Salem, Tiruppur Tiruvannamalai, Villupuram and

Virudhunagar have registered above 35 percent. In a total of 4031 voters, many Ministers, bureaucrats, lawyers, actors, industrialists and business tycoons are in the fray. There are a lot of new faces also in this election.

**JOY/CHENNAI/MAIL/1157 HRS**

**NEELAM DP-I 23.04.2026**

**KHARGE-VOTE APPEAL**

Congress President Mallikarjun Kharge has urged the voters of West Bengal to step out and participate in large numbers in the first phase of state assembly polls today. In a social media post, Mr Kharge said that a vote is the voice of a voter and it must be resoundingly heard. He asked the voters of the state to follow the path shown by the Constitution and uphold the spirit of Democracy.

**SAKLEN/1036 HRS**

**NEELAM DP-II 23.04.2026**

**DAY IPL CRICKET**

In IPL cricket, Mumbai Indians will face Chennai Super Kings at Wankhede Stadium in Mumbai this evening. The match will start at 7.30 pm.

Earlier, Rajasthan Royals defeated Lucknow Super Giants by 40 runs in Lucknow last night. Chasing a target of 160 runs, Lucknow Super Giants could made only 119 runs in 18 overs. **<><><>**

**UK BISWAS/CB/NET 1026 HRS**

**SHUKLA 23.04.2026**

**PREZ, VP, PM - UP ACCIDENT**

President Droupadi Murmu, **Vice President C P Radhakrishnan** and Prime Minister Narendra Modi have expressed grief at the loss of lives in the road accident in Mirzapur district of Uttar Pradesh. In a social media post, **they** prayed for the swift recovery of those injured.

Prime Minister Modi also announced an ex gratia of two lakh rupees

from Prime Minister's National Relief Fund which would be given to the next of kin of each of those who lost their lives in the tragic mishap. The injured would be given 50 thousand rupees.

**<><>BHANU/ADITYA/0925 HRS**

**SHUKLA MP-I 23.04.2026**
**PM,HM- ELECTION**

Senior BJP leader and Prime Minister Narendra Modi, along with Home Minister Amit Shah, today urged citizens to participate enthusiastically in the assembly elections in Tamil Nadu and the first phase of polling in West Bengal. In a social media post, Mr Modi made a special appeal to young voters and women in both states to come out and vote in large numbers. He also called upon all voters to take part enthusiastically in this sacred duty of democracy.

Meanwhile, Mr Shah said that this phase of the West Bengal election is crucial, not only for the present but also for the future of the state.

**ADITYA/0735**

**NEELAM DP-I 23.04.2026**
**BIRLA- DPS**

Lok Sabha Speaker Om Birla today said that Education is not merely a medium for acquiring knowledge, but a continuous process of holistic personality development and internalizing life values. Mr. Birla added that in today's changing era, it is imperative for the youth to advance with innovation, original thinking, and technology. He made these remarks while attending the Annual Function of Delhi Public School in New Delhi.

Mr Birla highlighted that through the 'National Education Policy 2020', the country's education system is gaining a new direction, which fosters curiosity, talent, and skills among students. The Lok Sabha Speaker stressed the need to develop democratic understanding among the youth. He also encourages students to play an active role in realizing the resolve of Developed India 2047.

**<><>DIPENDRA/ADITYA/1053 HRS**

**NEELAM DP-I 23.04.2026**

**SONOWAL- MARITIME**

Union Ports, Shipping and Waterways Minister, Sarbananda Sonowal today said that India's maritime sector has transformed into an engine of unmatched growth in the last 12 years. Highlighting India's Maritime Rise, Mr Sonowal noted that India has achieved historic milestones through Sagarmala. He added that the turnaround time has been slashed from 96 hours in 2014 to 49 hours. The Minister also noted the 7-fold increase in Inland water cargo and a record 915 Metric Tonnes of cargo handling in the last financial year.

India's maritime journey reflects a shift from infrastructure creation to ecosystem development. By combining scale, efficiency. and inclusivity, the sector is powering trade. generating livelihoods, and strengthening connectivity.

**SAKLEN/1144 HRS**

**NEELAM DP-I 23.04.2026**

**BJP - CONGRESS**

BJP spokesperson Shahnawaz Hussain today said that the Congress has to pay heavy price for alleged derogatory remarks used by Congress President Mallikarjun Kharge against Prime Minister Narendra Modi in Chennai recently. He added that the remarks made by Mr Kharge not only insulted the Prime Minister but the country as well. Mr Hussain noted that the Election Commission has also issued a notice to Mr Kharge, and urged the commission to must take action against him.

**(BYTE-SHAHNAWAZ HUSSAIN)**

**<><>SAKLEN/1207**

**NEELAM DP-I 23.04.2026**

**INDIA - AFRICA SUMMIT**

The Fourth India-Africa Forum Summit - 2026 is scheduled to be held in New Delhi from 28th May this year. Addressing a curtain raiser event of the summit in New Delhi today, External Affairs Minister Dr S Jaishankar said that India-Africa partnership assumes significance as the world navigates through complex geopolitical challenges. He said, today, Africa occupies a central place in India's foreign policy, and India has expanded

its diplomatic footprint in Africa. The Minister said that African nations are key partners in India-led global initiatives. Dr Jaishankar highlighted that India has emerged as one of Africa's largest trading partners and bilateral investors. He added that this demonstrates India's long-term commitment to engaging with every region of the continent. The External Affairs Minister also underlined that India has consistently supported Africa's rightful place in global governance.

**(Byte - Dr S Jaishankar)**

Dr Jaishankar also formally unveiled the logo, theme and website of the India Africa Forum Summit, which will be held from 28th to 31st May.

**<><>SUPARNA/PHONE/DIPENDRA/1145**